క్లుప్తంగా

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం


శ్రీనివాస కల్యాణంలో పాల్గొన్న దంపతులు

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం జలాశయ ఆవరణలో కొలువైన శ్రీసిద్ధేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం లోక కల్యాణార్థం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. టీటీడీ వేదపండితులు, అర్చకులు లోకా వెంకటప్రసాద్‌శర్మ, రుత్వికులుస్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ మండపంపై ఆశీనులను చేసి వేదమంత్రోచ్చారణల మధ్య కల్యాణాన్ని కనుల పండవగా నిర్వహించారు. భక్తులు దేవదేవేరుల కల్యాణోత్సవాన్ని తిలకించారు.

ఆది దంపతులకు అశ్వసేవ


అశ్వవాహనంపై దేవదేవేరుల చిద్విలాసం

సంగం: సంగంలోని సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కామాక్షిదేవి, సంగమేశ్వరస్వామి ఎర్ర అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. మూలమూర్తులను సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించి ఎర్రగుర్రంపై ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

జగనన్న పచ్చతోరణం నేడు

ఆత్మకూరు: పట్టణంలోని జలవనరులశాఖ కార్యాలయం వద్ద శనివారం మేకపాటి విక్రమ్‌రెడ్డి జగనన్న పచ్చతోరణం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆ శాఖ ఈఈ ఆర్.వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. జగనన్న పచ్చతోరణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మొక్కలు నాటనున్నట్లు ఆయన తెలిపారు.

కనుల పండువగా కల్యాణం


సంగమేశ్వరుడు, కామాక్షిదేవి కల్యాణం

సంగం: సంగంలోని కామాక్షిదేవి సమేత సంఘమేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను పరిమళ పుష్పాలతో అలంకరించి మండపంపై కొలువుదీర్చారు. వేద మంత్రాల నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణం కనుల విందుగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, షమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తరుణవాయి గ్రామస్తులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయం వద్ద సంగం ఎస్సై నాగార్జునరెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమస్యలపై మంత్రికి వినతి


మంత్రిని కలిసిన పాముల రమణయ్య

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం పంచాయతీలో నెలకొన్న వివిధ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించి విన్నవించారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయించాలని, గండిపాళెం జలాశయం ఆధునీకరణ పనులు చేపట్టి కుడి, ఎడమ కాలువలకు లైనింగ్ పనులు చేపట్టాలన్నారు. గిరిజన కాలనీల్లో సిమెంటురోడ్ల నిర్మాణం చేపట్టాలని విన్నవించారు.

తాళాలు పగులగొట్టి కిరాణాషాపులో చోరీ


పరిశీలిస్తున్న ఎస్సై విశ్వనాథ రెడ్డి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు) : మండలంలోని డీసీపల్లి బస్టాండ్ సెంటర్‌లో వెలుతుర్ల అశోక్ అనే వ్యాపారికి చెందిన కిరాణాషాపులో షాప్ తాళాలు పగలుగొట్టి రూ.15 వేల నగదు ఎత్తుకెళ్లారు. శుక్రవారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని మర్రిపాడు ఎస్సై విశ్వనాథరెడ్డి తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో ఒక ప్రైవేట్ వైద్యశాలకు అమర్చి ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా చోరీకి పాల్పడ్డ నిందితులను కూడా గుర్తించామని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

విశ్వ విజ్ఞానమూర్తికి వినమ్ర నివాళి

- ఘనంగా అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు

ఆత్మకూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోశారని ప్రపంచమే గుర్తించేలా రాజ్యాంగాన్ని రచించారని పలువురు వక్తలు కొనియాడారు. ఆత్మకూరు పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కేక్‌ను కట్ స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్లు డాక్టర్ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రాములు ఆధ్వర్యంలో ఆర్టీఏ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జి కమిషనర్ ప్రసాద్, ఆర్ఐ ఖాసీం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైలు ఎం శివశంకర్‌రావు, సాయి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. పలు రాజకీయ పార్టీలు, ఎంఆర్‌పీఎస్ నాయకులు భారీ ర్యాలీలు నిర్వహించారు. మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


అనంతసాగరం : అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


ఆత్మకూరు: అంబేడ్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సంగం: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

సంగంలో..

సంగం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. సంగం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి దళిత సంఘం నాయకులు కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అనుమాలశెట్టి రామారావు, మస్తాన్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దువ్వూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు రవిబాబు, మోహన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేటలో..

అనుమసముద్రంపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను మండలంలోని పలు కార్యాలయాల్లో, దళితవాడల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమసముద్రంలోని ఎస్సీకాలనీలో ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ సుభద్ర అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చిన్న పి ఈ కార్యక్రమంలో తహశీల్దారు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేజర్లలో..

చేజర్ల: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు యర్రగుంట్ల పెంచలయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. పెంచలయ్య మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వల్ల ఈ రోజు సమాన హక్కులు అనుభవిస్తున్నామన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలలిత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివకృష్ణయ్య అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల సొసైటీ అధ్యక్షుడు బి. వీరరాఘవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బాల గంగాధర్ రెడ్డి, ఎస్సై మరిడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సోమశిలలో..

సోమశిల: అనంతసాగరం మండలంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, ఎంపీడీఓ మధుసూదన్, వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్ రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమశిలలో అంబేడ్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బల్లి చంద్రశేఖర్ ఏపీ ఎన్జీఓ ఆత్మకూరు డివిజన్ కార్యదర్శి పీ పార్థసారథి, డాక్టర్ వెంకట్రావు, డాక్టర్ వసుంధర తదితరులు పాల్గొన్నారు. అనంతసాగరంలోని బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ భారీ సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. తొలుత ఆయన చిత్రపటానికి జెడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు, సర్పంచ్ బొర్రా శోభ, జేసీఎస్ కో ఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత బుట్టి వెంకట సుబ్బారెడ్డి, వ్యవసాయ సంఘం కార్యదర్శి మంగళి పుల్లయ్య, వేము పెంచలయ్య, ఎస్సై సంతోష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో

ఆత్మకూరురూరల్: డాక్టర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆత్మకూరు తహసీల్దారు, మండల పరిషత్, ఆర్టీసీ డిపో, కార్యాలయాల్లో సంబంధిత అధికారులు శుక్రవారం జరిగిన కార్యక్రమాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులఅర్పించారు. కరటంపాడు, చెర్లోయడవల్లిలో నిర్వహించిన కార్యక్రమాల్లో వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఆత్మకూరు తహసీల్దారు లక్ష్మీ నరసింహం, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఆర్టీసీ డిపో మేనేజరు కరిముల్నీసా, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సిద్ధం పెంచల నరసయ్య, ఆర్ఐ పృథ్వీ, సీనియర్ అసిస్టెంట్ కొండయ్య, కార్మిక నాయకుడు కిషోర్, ఈఓఆర్‌డి ఉషారాణి, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

మర్రిపాడులో..

మర్రిపాడు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విశ్వనాథరెడ్డి, జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వెంకటయ్య, చుంచులూరులో కలిశెట్టి రాజేంద్రకుమార్, బొటిక శ్రీనివాసులు, సుబ్బయ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా శాఖల సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


ఆత్మకూరురూరల్: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ అధికారులు

జాతి గర్వించదగ్గ దార్శనికుడు అంబేడ్కర్

- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి


అంబేడ్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎంపీ

ఆత్మకూరు: దేశం గర్వించదగిన విలువలకు కట్టుబడిన జాతి నాయకుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని వారి నివాసంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు దిశానిర్దేశం చేసిన గొప్ప దార్శనీకుడు అంబేడ్కర్ అని ఆయన రాజ్యాంగ రచనతోనే రిజర్వేషన్లు అమలై ఆ వర్గాలు ఫలాలు పొందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరుకు చెందిన పలువురు పార్టీ నాయకులు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

చిరస్మరణీయులు అంబేడ్కర్


కావలి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, తదితరులు

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిరస్మరణీయులని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలిలో అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి బ్రిడ్జి కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించే ముద్దుబిడ్డ అంబేడ్కర్ అని తెలిపారు. ఆయన సేవలు భావితరాలకు కూడా స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజాసంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టీ ఉద్యమ సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళి అర్పించారు. పట్టణంలో విద్యుత్‌శాఖ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కావలి డివిజన్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంతరావు, కోశాధికారి కమల్ కుమార్ పాల్గొన్నారు.


కావలి: రెడ్‌క్రాస్ భవనంలో..


అల్లూరు: నివాళులర్పిస్తున్న ఎంపీపీ శశిరేఖ

రెడ్‌క్రాస్ భవనంలో

కావలి రెడ్‌క్రాస్ భవనంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ వీకే శీన నాయక్, తహసీల్దార్ కే మాధవరెడ్డి, కావలి ఒకటో పట్టణ సీఐ కే శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు గంధం ప్రసన్నాంజనేయులు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పించి అంజలి ఘటించారు.

అల్లూరులో..

అల్లూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శశిరేఖ, ఎంపీడీఓ శ్రీదేవి, ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, నగరపంచాయతీ కార్యాలయంలో ఏఈ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, దైవాదీనం, మేడా కృష్ణారెడ్డి, సుధ, పోలయ్య పాల్గొన్నారు.

వాడవాడలా అంబేడ్కర్ జయంతి


ఉదయగిరి: అంబ్కేడర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులురెడ్డి


ఎంజీఆర్ కళాశాలలో విజేతలకు బహుమతులు అందిస్తున్న డీన్ కరుణసాగర్


కొండాపురం : నివాళులర్పిస్తున్న ఎస్ఐ


జలదంకి : తహసీల్దార్ కార్యాలయంలో..


కలిగిరిలో అంబేడ్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మెట్టుకూరు ధనుంజయరెడ్డి


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉదయగిరి: ఉదయగిరి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు వాడవాడలా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్. శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓ రేణుకా, పంచాయతీ కార్యాలయంలో ఈఓ నరసయ్య, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈవో మస్తాన్‌వలి, అంబేడ్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్, ఏపీ ఎమ్మార్పీఎస్‌ల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సీఐ గిరిబాబు, మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కరుణసాగర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాలల్లో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల ఉద్యోగ సిబ్బంది, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడులో..

వరికుంటపాడు: బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు, ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసులురెడ్డి, బస్టాండ్ సెంటరులో సర్పంచ్ కె.దిలీప్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు, తూర్పుచెన్నంపల్లెలో ఆదర్శ సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు బక్కా ఆదెయ్య, సచివాలయాల్లో కార్యదర్శులు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

దుత్తలూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని దుత్తలూరు సర్పంచ్ యనమల సుబ్బమ్మ తెలిపారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా దుత్తలూరు బిట్-1 సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజిముల్లా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జలదంకిలో..

జలదంకి: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ భరత్, వీఆర్వోలు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జి. వెంకటరమణయ్య, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అన్నవరం సచివాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సర్పంచ్ గుమ్మడి రమేష్, సచివాలయ సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. తాబేటివారిపాళెంలో మండల బీజేపీ అధ్యక్షుడు మారెళ్ల బ్రహ్మారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ వడ్డే శ్రీనాథ్‌రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. జలదంకి బస్టాండ్ సెంటర్లో మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు.

కొండాపురంలో..

కొండాపురం: డాక్టర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొండాపురం ఎస్సై షేక్ ఖాజావలి అన్నారు. శుక్రవారం కొండాపురంలో అంబేడ్కర్ యూత్ ఫోర్స్ అధ్యక్షుడు దావులూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పాఠశాలల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్ ఫోర్స్ సభ్యులు ప్రతాప్, రాము, ఎంపీటీసీ అంకయ్య, మద్దసాని శ్రీనివాసులు, నారాయణ, సింగయ్య, మన్మధకుమార్, అంబేడ్కర్ పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకారం

కలిగిరి: కలిగిరిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఏర్పాటు పూర్తి సహకారం అందిస్తామని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డి తెలిపారు. కలిగిరిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధనుంజయరెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి వచ్చే ఏడాది అంబేడ్కర్ జయంతి సమయానికి కలిగిరిలో అంబేడ్కర్ విగ్రహం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, ఇర్మియ, తిరుపాలు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కలిగిరిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

వింజమూరులో..

వింజమూరు (ఉదయగిరి): వింజమూరు మండలంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు బంగ్లా సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరుంధతీయవాడలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎంహెచ్‌ఓ కె.మాశిలామణి, సర్పంచ్ ఎస్.సుజన, సొసైటీ అధ్యక్షుడు రాజారావు, దళిత నాయకులు, ఏడీపీఎస్, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం సాధ్యం

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


కావలి: గుర్రంవారివీధిలో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పేదల సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి పట్టణ పరిధిలోని గుర్రంవారివీధిలో శుక్రవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు ఇప్పటి వరకూ అందిన లబ్ధిని వివరించే బుక్‌లెట్‌లు పంపిణీ అందజేశారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలనలో భాగంగా సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యమివ్వడంతో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా లక్షలాది మంది పేదలకు అన్నీ వసతులతో కూడిన నివేశన స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడంతో పాటు ఇంగ్లిష్ మీడియం కూడా ప్రవేశ పెట్టినట్లు వివరించారు. మహిళల ఆర్థిక పురోగతి కోసం ఆసరా, రైతుల కోసం రైతు భరోసా, ఆర్బీకేలు, పంటల బీమా, గిట్టుబాటు ధరలు, విద్యార్థుల కోసం జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి, తదితర పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. పథకాలు అమలు చేయడమే కాకుండా ఆయా పథకాల ద్వారా ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో పారదర్శకంగా వివరించేలా బుక్‌లెట్‌లు కూడా అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్య

- రాష్ట్ర జీసీడీఓ మాధురి


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న రాష్ట్ర అసిస్టెంట్ జీసీడీఓ మాధురి

అనుమసముద్రంపేట: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యను బోధిస్తున్నట్లు రాష్ట్ర అసిస్టెంట్ జీసీడీఓ ఎస్. మాధురి అన్నారు. శుక్రవారం ఏఎస్‌పేటలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలనే దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించిందని తెలిపారు. విద్యార్థికి ప్రభుత్వం ప్రతి పథకం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వంట గదులు, రికార్డులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఉషారాణి, జీసీడీఓ మమత, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

శతాబ్దాల సమస్యలకు శాశ్వత పరిష్కారం


పడకండ్లలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు నియోజకవర్గంలో దశాబ్దాలు, శతాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ, రహదారులు, జలవనరులశాఖకు సంబంధించిన సమస్యల శాశ్వత పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెన్నవాడ సచివాలయం పరిధిలో పడకండ్ల, యర్రబల్లి గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. అధికారులు, నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆత్మకూరు నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ స్థాయిలో మండలాల వారీగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా నియోజకవర్గంలో 560 జలవనరుల శాఖ పనులకు సంబంధించి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి తాను పంపిన ప్రతిపాదనలను గుర్తు చేశామని, వెంటనే ఆర్థిక శాఖ ఆమోదానికి ఆయా ప్రతిపాదనలు పంపించారన్నారు. 67వ నంబరు జాతీయ రహదారి నుంచి డీసీపల్లి-వెన్నవాడ రోడ్డును, వింజమూరు, దుత్తలూరు మండలాలకు వెళ్లే రహదారులను అనుసంధానం చేస్తూ గండ్లవేడు వద్ద బొగ్గేరుపై కాజ్‌వే నిర్మాణంతో సహా నూతన రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్ల వ్యయంతో పరిపాలన పరమైన అనుమతులు వచ్చాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టే ఈ రోడ్డు వల్ల 4 మండలాలకు చెందిన 30 గ్రామాల ప్రజలు విద్య, వైద్య, వ్యాపార అవసరాలకు సంబంధించి తమ కార్యకలాపాలను సౌకర్యవంతంగా నిర్వహించుకోవచ్చన్నారు. తన సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలులో భాగంగా స్థానిక నాయకుల చొరవతో శతాబ్దాలుగా పెండింగ్‌లో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కలిగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయతీ రాజ్, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు జయరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, నయోమి, ఏఓ కిషోర్ బాబు, ఈఓఆర్‌డి ఉషారాణి, ఏపీఓ వెంకాయమ్మ, సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాముడూరు నరసింహులు, వైఎస్సార్ సీపీ నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, సూరం శ్రీనివాసులు రెడ్డి, కొల్లి దొరస్వామి నాయుడు, దాడి శ్రీనివాసులునాయుడు, నాయబ్, లింగయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.